This question paper contains 4+2 printed pages]

*Your Roll No...............*

252

## B.A. (Programme)/I    J

## TELUGU LANGUAGE (B)—Paper I

*Time : 3 Hours*    *Maximum Marks : 75*

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

I. (a) ఒక అంశాన్ని గ్రహించి 150 పదాలకు మించని ప్రసంగాన్ని వ్రాయండి: 15

(i) మతసామరస్యం

(ii) లింగవివక్ష

(iii) మాతృభాషా ప్రాధాన్యం

(b) క్రింది విషయాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి: $3 \times 5 = 15$

అభ్యుదయం వైపుగా సాగిపోవటం ఆదిమానవునితోనే ఆరంభమైందనాలి. ప్రయత్నంలో విజయం లభించనంత మాత్రాన నిరాశ చెందకూడదు. కార్యాన్ని సాధించే వరకు

నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలి. వివేకవంతులు ఎప్పుడైనా కార్యాన్ని సాధించగలరు. పనులు పూర్తయ్యేవరకు విశ్రమించక పోవడం, వెనుకంజ వేయకపోవడం, పురోగమనం, సాహసాన్ని ప్రకటించడం, పట్టుదల, స్వయంకృషి, అపారవిశ్వాసం ఇవే వీరి గుణాలు. జీవితం ఎల్లప్పుడూ సాఫీగా సాగదు. ఆపదలతోనే జీవితాన్ని నిర్మించుకోవడం జరుగుతుంది. జీవితవికాసానికి ఆపదలు అంతరాయాలు అవసరం. సమస్యలు, కష్టాలు లేని జీవితం మధురంగా ఉండదు. సమస్యల తర్వాత సంతోషం, కష్టాల తర్వాత సుఖం ఉంటాయి విజ్ఞులు సత్యాన్వేషణలో తెలుసుకున్న సత్యాలివే. దైవం ఎవరికి సాయం చేస్తాడు? నిరాశనుంచీ బయట పడాలి. గాఢనిద్రనుంచీ మేల్కొనాలి. సామాజిక స్థితిగతులను చూసి

బాధ్యతాయుతంగా స్పందించాలి
అత్యాచారాలు, అనాచారాలు, పాపా చరణల
నుంచీ సమాజాన్ని ఉద్ధరించాలి. అధర్మం,
అన్యాయం, అవినీతి, దురాచారాల
నిర్మూలనానికి కృషి చేయాలి, ఇలాంటి
గుణాలున్నవారికి మాత్రమే సాయంచేస్తాడు.
వేరుఖాక్కు బలమైనది. విఘ్నాలకు గాభరా
పడకూడదు. దుఃఖాలను సహించాలి. జరిగిన
దానిని గురించి ఆలోచించి పశ్చాత్తాపం
పడటం వలన ప్రయోజనం లేదు. విజయాన్ని
పొంది ముందుకు సాగి పోవలన్నదే అది
చెపుతోంది. మానవకళ్యాణాన్ని అందరూ
కాంక్షించాలి. అండే ఏమిటి అజ్ఞానం,
సోమరితనం, దుర్బలత్వం అన్న శత్రువులు
పోవాలి. మానవత్వాన్ని కాపాడు కోవాలి,
ధర్మాన్ని రక్షించుకోవాలి. దీనులు, దుఃఖితుల

ఆర్తనాదాలు అంతం కావాలి. ఆకలి, అలజడి, అశాంతి నశించాలి. మానవులకుశుభం కలగడ మంటే ఇదే. అభ్యుదయాన్ని వాంఛించడం మహాత్ముల లక్షణం.

1. దైవం ఎవరికి సహాయపడుతాడు?
2. సత్యాన్వేషణలో విజ్ఞులు తెలిసికొన్నసత్యాలేవి ?
3. వివేకవంతుల గుణములేవి ?
4. మానవకళ్యాణం అంటే ఏమిటి ?
5. వేద వాక్కు ఏమని చెపుతోంది ?

[c] క్రింది వాక్యాలలో **ఐదింటిని** సవరించి వ్రాయండి. 5

(i) చంద్రబింబము తెలుపు ఉన్నది.

(ii) శ్రీరాముడు, శివుడు, పార్వతీ సీతలను వివాహమాడారు.

(iii) రేడియో కొరకు పాటలు చూశాడు.

(iv) ఢిల్లీ గ్రామంలో వీథులు విశాలంగా లేవు.

(v) కోపంతో అతడు కన్ను ఎర్రబడ్డాయి.

(vi) శైవులు నామం పెట్టు కొంటారు.

(vii) శ్రీశ్రీకి తెలుగు భాషల్లో ఎక్కువ ప్రావీణ్యాలు ఉన్నాయి.

(viii) భారతీయ ఆధునిక భాషల్లో తెలుగు ఒకటి.

[d] క్రింది పదాలలో **రెండింటికి** పర్యాయపదాలను; **మూడింటికి** వ్యతిరేక పదాలను వ్రాయండి. 5

(i) పర్యాయాలు:

ఇంద్రుడు - ఆకాశము

రాత్రి - పండితుడు .

(ii) వ్యతిరేకాలు :

పురస్కారము - దుర్గతి - వ్యాకోచము

చెప్పగలను - చింత - సుమతి

II. [a] ఒక కథానిక నిర్మాణమును పరిశీలించండి: 20

(i) దిద్దు బాటు

(ii) వుడ్ రోజ్

(iii) వలయం

[b] ఒక దానిని సమీక్షించండి : 15

(i) 'కొత్తచెప్పులు' కథానికలో చిన్నపరెడ్డిపాత్ర.

(ii) 'న్యాయం' కథానిక - రావిశాస్త్రి కథన నైపుణ్యం.